హైదరాబాద్ వార్త

వైభవంగా భాగ్యలక్ష్మీ అమ్మవారి పల్లకి సేవా ఊరేగింపు

చార్మినార్,మార్చి 26 ప్రభాతవార్త :

చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం ఆధ్వర్యంలో అమ్మవారి పల్లకి సేవా ఊరేగింపు పాతబస్తీలో శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది.మందిరం నుంచి ప్రారంభమైన ఊరేగింపు గుల్జారాహౌస్,మామాజుమ్లా పాఠక్,చార్‌కమాన్,అగర్వాల్ కళాశాల,రికాబ్‌గంజ్ ప్రాంతాలు మీదుగా తిరిగి మందిరానికి చేరుకుంది.ఈ సందర్భంగా చార్మినార్ పోలీసులు గట్టి బందబస్తు ఏర్పాటు చేశారు.



పాతబస్తీలో చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారి పల్లకి సేవా ఊరేగింపు

అంతా రామమయం!

నేత్రపర్వంగా..రాములోరి కల్యాణం

హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త : జై శ్రీరామ్..జైజై శ్రీరామ్..అంటూ భక్తుల నినాదాలతో శుక్రవారం భాగ్యనగరం మార్మోగింది. ఇటు సీతారాములు కల్యాణోత్సవం..అటు శోభాయాత్ర ఉత్సాహం..వెరసీ..శ్రీరామ నామస్మరణతో సిటీ అంతా మైమరిచిపోయింది. శ్రీరామ నవమి వేడుకలు నగరంలో కన్నుల పండువగా జరిగాయి. రామాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హనుమాన్ దేవాలయాలు ఆధ్యాత్మికతతో పులకించాయి. జానకీ రాముల కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారామ్‌బాగ్ ఆలయం నుంచి భారీ బందోబస్తు మధ్య ప్రారంభమైన శ్రీరామ నవమి శోభాయాత్ర అధ్యంతం భక్తులను అలరించింది. సీతారామ్‌బాగ్, బోయిగూడ కమాన్ చైరస్తా, మంగళ్‌హాట్ మీదుగా కొనసాగింది. అలాగే అంబర్‌పేట ఎంసిహెచ్ గ్రౌండ్ నుండి ఫీవర్ ఆస్పత్రి చౌరస్తా, బర్కత్‌పుర మీదుగా కాచిగూడలోని వీర్ సవార్కర్ చౌరస్తా వరకు శోభాయాత్ర కొనసాగింది. శోభాయాత్ర రహదారులన్నీ కాషాయమయంగా మారాయి. కాగా..లంగర్‌హౌస్ త్రివేణి సంగం చారిత్రక మర దేవాలయం జానకీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది.

శోభయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజాసింగ్

కోకాపేట్‌లోని శ్రీ శారదా పీఠంలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ తదితరుల దృశ్యం.

అంబర్‌పేట నుండి ప్రారంభమైన శోభయాత్రలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,మాజీ గవర్నర్ బండారు దత్తత్రేయ

శోభయాత్రలో నృత్యం చేస్తున్న మహిళలు

పాతబస్తీ జనాలకు తప్పని 'గ్యాస్' కష్టాలు

- ఎల్‌పీజీ సిలిండర్ల కోసం కష్టమర్లు - సీఎన్‌జీ గ్యాస్ కోసం ఆటోడ్రైవర్లు

గత కొన్ని రోజులుగా తెరుచుకొని సీఎన్‌జీ గ్యాస్ బంక్, నిలిచిపోయిన ట్యాంకర్లు

చాంద్రాయణగుట్ట, మార్చి 27, ప్రభాతవార్త :

ఫూల్‌బాగ్ వద్ద గ్యాస్‌ట్రాలీ మట్టూ సిలిండర్ కోసం ఎగబడిన వినియోగదారులు

పాతబస్తీ జనం ఎల్‌పీ జీ, సీఎన్‌జీ గ్యాస్ కోసం ఇంకా నా నా అవస్థలు పడు తున్నారు. ఒకవైపు గ్యాస్‌కు కొరతలేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు స్పష్టం చే స్తున్నా క్షేత్రస్థాయిలో మరోలా ఉం టుంది. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం ఇప్పట్లో ముగిసేలా లేకపోవటం, యుద్ధం పై వస్తున్న వార్తలు సామాజిక మాధ్యమాలలో వైరలవుతూ జనాన్ని భయాందోళనలకు గురి చేస్తున్నాయి. దీనికి తగ్గట్లు ఆయిల్ కంపెనీలు గతం లో ఉన్న నిబంధనలను ఉన్నపళంగా మార్చ టం వల్ల ఆప్రభావం గ్యాస్, ఇంధన లోడ్లపై పడింది. బంక్ నిర్వా హకులు లోడ్‌కు ఒకేసారి పెద్ద మొ త్తం చెల్లించలేక చేతులెత్తాశారు. బం క్‌లకు నోస్టాక్ బోర్డులు తగిలించారు. లోపలి విషయం జనాలకు తెలియక మరింత భయపడిపోయి గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోలు, సీఎన్‌జీ బంక్‌లకు క్యూలు కడుతున్నారు. మరోవైపు వంటగ్యాస్ ఎల్‌పీజీ కష్టాలు జనాలకు తీరటం లేదు. గ్యాస్ బుక్ కావటం లేదని కొందరూ, అయినా ఓటిపి రావటం లేదని మరికొందరూ, సిలిండర్ రాలేదని ఇంకొందరూ తమ బాధలను ఎజెన్సీ ఉద్యోగులతో మొరపెట్టుకుంటున్నారు. ఉదయాన్నే ఖాళీ గ్యాస్ సిలిండర్‌తో ఆయా గ్యాస్ ఏజెన్సీ కార్యాలయ వద్ద క్యూ కడుతున్నారు. ఎల్‌పీజీ డీలర్లు మాత్రం అంతా ఆన్‌లైన్ ద్వారా జరుగుతుందని, సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేదని సర్దిచెబుతున్నారు. జనం వారి మాటలను విశ్వసించటం లేదు. శుక్రవారం ఫూల్‌బాగ్, మారుతీ షోరూమ్ సమీపంలోని ఒక గ్యాస్ ఎజెన్సీ వద్ద వినియోగదారులు బారులు తీరారు. అక్కడికి గ్యాస్ సిలిండర్లతో వచ్చిన ఆటోట్రాలీని చుట్టుముట్టారు. గ్యాస్ చీటీలను పట్టుకొని నిండు సిలిండర్లు ఇవ్వాలని పట్టుబట్టారు. దీంతో ట్రాలీ బాయ్స్ చేసేది లేక లోడ్‌తో ఉన్న ఎల్‌పీజీ సిలిండర్లను నడిరోడ్డుపైనే పంపిణీ చేశారు. ఇక సీఎన్‌జీతో నడిచే గ్యాస్ ఆటోల పరిస్థితి దయ నీయంగా ఉంది. పాతబస్తీలో గల ఎక్కువ శాతం సీఎన్‌జీ బంక్‌లు మూతపడ్డాయి. అక్కడక్కడ తెరిచిన ఒకటి రెండు బంక్‌ల వద్ద ఆటోల భారీ క్యూలైన్లు కనిపిస్తున్నాయి. నాలుగైదు గంటలు లైన్లో ఉంటేగాని గ్యాస్ లభించటం లేదని, గ్యాస్ బంక్ నిర్వాహకుల దయాదాక్షిణ్యాలపై లభిస్తుందని వాపోతున్నారు. గ్యాస్ కొరత కారణంగా ఆటోలను సరిగా తిప్పలేకపోతున్నామని, ఆదాయం తగ్గి కుటుంబ పోషణ, ఆటో అద్దె చెల్లించటం కష్టంగా మారిందని ఆవేదన చెందుతున్నారు. మాకు ఈ గ్యాస్ కష్టాలు ఎప్పుడు తీరుతాయో, వ్యాపారం ఎన్నడు గాడిలో పడుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భవనంపై నుంచి దూకి వివాహిత ఆత్మహత్య

ఎల్.బి.నగర్, మార్చి 27 ప్రభాతవార్త: భవనంపై నుంచి దూకి ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చైతన్యపురి ఇన్స్పెక్టర్ కే. సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. చైతన్యపురి డివిజన్ హనుమాన్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్న మన్య శివకుమార్ భార్య మన్య మాధవి అలియాస్ చందన(31) ఈనెల 25వ తేదీన ఉదయం ఆరున్నర గంటల సమయంలో వాళ్ల నివాసం ఉంటున్న భవనం నుంచి దూకి కింద పడింది. భవనంపై నుంచి దూకడంతో చందనకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో వెంటనే ఆమెను స్థానిక కొత్తపేటలోని ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. చికిత్స పొందుతున్న ఆమె అదే రోజు ఉదయం 10.40 నిమిషాలకు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. కాగా చందన మరణానికి భర్త శివకుమార్ కారణమని పేర్కొంటూ మృతురాలి తండ్రి మేడిపల్లికి చెందిన భాశెట్టి శీను పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

సంజీవరెడ్డి నగర్‌లో డ్రగ్స్ గ్యాంగ్ పట్టివేత

- రూ. 6 లక్షల విలువైన ఎండిఎంఏ స్వాధీనం

సంజీవరెడ్డి నగర్, మార్చి 27, ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో డ్రగ్స్ అక్రమ రవాణాపై పోలీసులు దాడులు కొనసాగిస్తూ మరో విజయాన్ని నమోదు చేశారు. కమిషనర్ టాస్క్ ఫోర్స్ (జూబ్లీహిల్స్ జోన్ టీమ్), సనత్ నగర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో ఇద్దరు డ్రగ్స్ వినియోగదారులు, ఇద్దరు జువెనైల్‌లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి సుమారు 60 గ్రాముల ఎండిఎంఏ మాదకద్రవ్యాన్ని స్వాధీనం చేసుకోగా, దీని విలువ రూ. 6 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం, అరెస్టయిన వారిలో సోంగపు హేమంత్ (23), ముక్కగళ్ల నాగేంద్ర (21) ఉన్నారు. వీరికి మద్యం, గంజాయి, ఎండిఎంఏ వంటి మాదకద్రవ్యాల వినియోగ అలవాటు ఉండగా, చింతల్ ప్రాంతానికి చెందిన సాయి నిఖిల్ యాదవ్, ఆదిత్యలతో పరిచయం ఏర్పడింది. వారి వద్ద నుండి తక్కువ ధరకు డ్రగ్స్ కొనుగోలు చేసి, నగరంలో కస్టమర్లకు అధిక ధరకు విక్రయించే ప్రయత్నంలో ఉండగా పోలీసులు పట్టుకున్నారు.ఈ కేసులో ప్రధాన నిందితులైన సాయి నిఖిల్ యాదవ్, ఆదిత్య పరారీలో ఉన్నారు. అరెస్టయిన నిందితులను, స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌ను తదుపరి విచారణ కోసం సనత్ నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ ఆపరేషన్‌ను టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ యదేందర్, ఎస్ఐ పి. డి. రవిరాజ్ ఆధ్వర్యంలో పోలీసులు విజయవంతంగా నిర్వహించారు. కమిషనర్ టాస్క్ ఫోర్స్ డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పర్యవేక్షణలో ఈ దాడులు కొనసాగుతున్నాయి.

యువకుడిపై కత్తి దాడి..నిందితుడు అరెస్ట్

మైలార్‌దేవ్‌పల్లి,మార్చి 27 ప్రభాతవార్త : పాత కక్షలు కారణంగా ఓ యువకుడిపై కత్తితో దాడి చేసిన వ్యక్తినిమైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్ట్ చేశారు.నింధితుడి వద్ద నుంచి కత్తి స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం....వాంజేకాలనీకి చెందిన మేస్త్రీ మన్యం కుమారుడు రఘుపతి, లక్ష్మీగూడ వాంజే కాలనీలో నివాసం ఉంటున్న బిహార్‌కు చెందిన వివేక్ మండల్ (22) అన్న దమ్ములు మధ్య వివాదం జరిగింది.ఈనేపధ్యంలో రఘుపతిని హత్య చేయాలని వివేక్ పథకం వేశాడు.వివేక్ కత్తితో రఘుపతి మెడపై దాడి చేయటంతో తీవ్ర గాయాలు అయ్యాయి.ప్రస్తుతం రఘుపతి మైలార్‌దేవ్‌పల్లిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.రఘుపతిని హత్య చేయటానికి ప్రయత్నించిన వివేక్ మండల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.అతని వద్ద నుంచి కత్తి స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జూపార్కుకు కొత్తగా రెండు నామాల కోతులు

చార్మినార్,మార్చి 27 ప్రభాతవార్త :

జూపార్కులోని నామాల కోతి

హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులోని ఎన్‌క్లోజర్‌లోకి రెండు నామాల కోతులను పిసిసిఎఫ్ వైల్డ్ లైఫ్,చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ వినయ్‌కుమార్ విడుదల చేశారు.జంతువుల మార్పిడిలో భాగంగా రెండు నామాల కోతులు ఝార్ఖాండ్‌లోని జంషేడ్‌పూర్ జూపార్కు నుంచి వచ్చాయి.హైదరాబాద్ జూలాజికల్ పార్కుకు సంబంధించిన రెండు ఆఫ్రికన్ సింహాలను జం షేడ్‌పూర్ జూపార్కుకు ఇచ్చారు.కాగా నలభై ఐదు రోజుల పాటు జం షేడ్‌పూర్ జూపార్కు నుంచి వచ్చిన 23 నెలలు వయస్సు గల రెండు నామాల కోతులను జూపార్కులో పరిశీలనలో ఉంచారు.నలభై ఐదు రోజులు పూర్తి కావటంతో రెండు నామాల కోతులను పిసిసిఎఫ్ వైల్డ్ లైఫ్,చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ వినయ్ కుమార్ జూపార్కులోని ఎన్‌క్లోజ ర్‌లోకి విడిచి పెట్టారు.ఈ కార్యక్రమంలో జూపార్కు డైరెక్టర్ డాక్టర్. సునీల్ ఎస్.హీరామత్,జూపార్కు క్యూరేటర్ జె.వసంత, డిప్యూటీ క్యూరే టర్ మురళీధర్,డిప్యూటీ వెటర్నరీ డైరెక్టర్ డాక్టర్ ఎంఎ హకీం, అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి,పిఆర్ఓ మహ్మద్ హనీఫ్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.కాగా గతంలో జూపార్కులో ఉన్న రెండు నామాల కోతులు 2013 సంవత్సరంలో చని పోయాయి. ప్రస్తుతం జూపార్కులో జంషేడ్‌పూర్ జూపార్కు నుంచి వచ్చిన 23 నెలలు వయస్సు గల రెండు మగ నామాలు కోతులు ఉన్నాయి.సందర్శకులు ఎంతో ఆసక్తితో నామాల కోతులను తిలకిస్తున్నారు.నామాలు కోతులు పండ్లు,విత్తనాలు, ఆకులు,చిన్న కీటకాలను తింటాయి.నామాల కోతులు దాదాపు ముప్పై సంవత్సరాలు వరకు జీవిస్తాయి.

ప్రేక్షకులకు నటులకు ప్రత్యక్ష సంబంధం నాటకం

రవీంద్రభారతి, మార్చి 27 ప్రభాతవార్త : నాటక ప్రదర్శనలను తప్పకుండా టిక్కెట్‌కొనే చూడాలని ప్రేక్షకుల్లో తలంపు లక్ష్యంతో 32ఏళ్ల ప్రతీనెల ఒక నాటకాన్ని రసరంజని సంస్థ ప్రదర్శిస్తూ ప్రేక్షకుల ఆదరణతో నాటకరంగానికి తనవంతు కృషి చేస్తోందని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, రసరంజని అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో రసరంజని ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్న రసరంజని 33వ వార్షికోత్సవ నాటకోత్సవాలను రమణాచారి ప్రముఖులు రేలంగి నరసింహారావు, ఓలేటి పార్వతీశం, డా. జివిఎస్.రావు, డి.రామకోటేశ్వరరావు, కె.నటరాజ్, మోహనసేనాపతి, అరుణ్ కుమార్, రాధాకృష్ణ తదితరులతో కలిసి రవీంద్రభారతి ప్రధానమందిరంలో జ్యోతిప్రకాసనంచేసి ప్రారంభించారు. మొదట రసరంజని సంస్థకి మూలస్తంభమైన ఏపి మాజీ డీజిపి హెచ్.జె.దొరకు ఘననివాళులర్పించారు. అనంతరం రసరంజని 3రోజుల నాటకోత్సవాల్లో భాగంగా కర్నూలు టి.జి.వి.కళాక్షేత్రం సమర్పణలో అజీజ్ మూలకథ; పల్లేటి లక్ష్మీ కులశేఖర్ మాటలు, పాటలు; కళారత్న పత్తి ఓబులయ్య పద్యరచన, దర్శకత్వం రూపొందిన సామా పద్యనాటకం అద్భుతంగా ప్రదర్శింపబడి ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది.

క్యాన్సర్‌పై అవగాహన పెంచడం ముఖ్యం : నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప

జూబ్లీహిల్స్, మార్చి 27, ప్రభాతవార్త: క్యాన్సర్ వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యవసరమని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప అన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో క్యాన్సర్‌పై నిర్వహించిన అవగాహన సమావేశంలో డా. బీరప్ప మాట్లాడుతూ, రాష్ట్రంలో క్యాన్సర్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయని, ఇది ఆందోళన కలిగించే అంశం అన్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి ముందస్తు గుర్తింపు , ప్రజల్లో అవగాహన, అందరికీ అందుబాటులో ఉండే చికిత్సా సౌకర్యాలు అత్యంత కీలకమన్నారు. కాన్సర్ రిజిస్ట్రీ ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ డా. సదాశివుడు గుండేటి మాట్లాడుతూ, క్యాన్సర్ నివారణలో ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు, స్క్రీనింగ్ కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో భారత వైద్య పరిశోధనా మండలి (ఐసిఎంఆర్)కి చెందిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నాన్‌కమ్యూనికబుల్ డిసీజెస్ ఎపిడెమియాలజీ విడుదల చేసిన తెలంగాణ క్యాన్సర్ బర్డెన్ ప్రొఫైల్ 2026 పై ప్రత్యేక చర్చ జరిగింది. ఈ ప్రొఫైల్ ఆధారంగా రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాప్తి, ప్రభావం, నియంత్రణ చర్యలపై విశ్లేషించారు. క్యాన్సర్ రిజిస్ట్రీ ప్రాముఖ్యతను వివరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా క్యాన్సర్ కేసుల నమోదు, డేటా

సదస్సులో భాగంగా ఇతర వైద్యులతో కలిసి నివేదికను చూపుతున్న డాక్టర్ నగరి బీరప్ప.

విశ్లేషణ, సమగ్ర నివారణ చర్యలను బలోపేతం చేయాలని నిర్ణయించారు. పీబీసీఆర్ (పాపులేషన్ బేస్డ్ కాన్సర్ రిజిస్ట్రీ) సోర్స్ ఆసుపత్రుల నుంచి డేటా అందించినందుకు సమావేశంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. శాంతవీర్ ఉప్పీన్, ఎంఎన్జే క్యాన్సర్ హాస్పిటల్ ప్రొఫెసర్ డా. రఘునాథరావు, అదనపు ప్రొఫెసర్ డా. మెహెర్ లక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. రచన చెన్నమనేని , రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ మోనిక, పాథాలజిస్టు డాక్టర్ రోషిణి పాల్, డా. ఉప్పలపాటి శ్రీహరి, వివిధ ఆసుపత్రుల వైద్యులు, పీజీ విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

శుక్రవారం రాత్రి నగరంలో కురిసిన వర్షం

28, 29 తేదీలలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల స్పోర్ట్స్ మీట్

సైఫాబాద్, మార్చి 27 ప్రభాతవార్త:

ఈ నెల 28, 29 తేదీలలో ఎల్‌బి స్టేడియంలో ప్రారంభం కానున్న ఫస్ట్ ఎడిషన్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్-2026 ఏర్పాట్లును శుక్రవారం తెలంగాణ స్పోర్ట్స్ అథారిటి ఛైర్మన్ శివసేనరెడ్డి, ఎండి డా.సోనీ బాలాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల్లో క్రిడల పట్ల అవగాహన తీసుకురావడానికి సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు శాసన సభ్యుల క్రిడోత్సవ పోటీలు ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. తద్వారా రాష్ట్రంలో క్రిడల పట్ల అవగాహన ఆసక్తి పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. 14 ఏళ్ళ తరువాత తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత తొలిసారిగా నిర్వహించబోతున్న ఈ క్రిడా పోటీల్లో పార్టీ భేద భావాలు లేకుండా, అన్ని పక్షాల శాసన సభ్యులు, మండలి సభ్యులు భాగస్వామ్యం కావడం సంతోషకరమన్నారు. టగ్ ఆఫ్ వార్, ఫుట్‌బాల్, క్రికెట్, అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్, బాడ్మింటన్, టేబుల్ టెన్నిస్‌తోపాటు కొన్ని రిక్రియేషనల్ క్రిడా పోటీలు నిర్వహించబోతున్నామని వివరించారు. అందరికి ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామని, అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు.

కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్న వడ్డేపల్లి

కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 27, ప్రభాతవార్త బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబ సమేతంగా తిరుపతి పుణ్య క్షేత్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఆలయ వైవసంకల్పిత ఆచారంగా స్వామివారికి తలనీలాలు సమర్పించి, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామివారి ఆశీర్వాదాలతో ప్రజా సేవలో మరింత శక్తి, సామర్థం కలగాలని, కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

నల్లకుంట పాతరామాలయంకు సిపి సజ్జనార్

నల్లకుంట పాతరామాలయంలో సిపి సజ్జనార్‌ను సత్కరిస్తున్న ఆలయ ప్రధాన పూజారి, బ్రహ్మశ్రీ కె.అనంతాచార్యులు

హైదరాబాద్, మార్చి 27 ప్రభాతవార్త

శ్రీరామ నవమి సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న రాములోరి కల్యాణాలు, శోభాయాత్రలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. నల్లకుంటలోని పాత రామాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి, బ్రహ్మశ్రీ కె.అనంతాచార్యులు సిపి సజ్జనార్‌కు తీర్థప్రసాదాలు అందించి స్వామివారి అక్షింతలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ 'నగరంలో దాదాపు 339 ప్రాంతాల్లో శ్రీరామ నవమి సందర్భంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే శోభాయాత్రకు మూడువేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశాం. అనుకున్న సమయానికి శోభాయాత్ర పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకున్నాం. ఇతర పండుగలకు ప్రజలు సహకరించిన విధంగానే శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రశాతంగా ముగిసేలా అందరూ సహకరించాలి' అని సజ్జనార్ కోరారు.

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు : ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్ మదర్ థెరిస్సా విగ్రహం వద్ద చలివేంద్రాన్నిప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,మార్చి 27 ప్రభాతవార్త: వేసవి కాలంలో బాటసారులు, ప్రయాణికుల దాహార్థిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత చిర్రబోయిన సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో రెజిమెంటల్ బజార్ మదర్ థెరిస్సా విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతోష్ యాదవ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ దేవాలయం చైర్మన్ ప్రభాకర్ యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నేతలు అల్లాడి గౌరి శంకర్, నందికంటి రవి, బాబురావ్, శ్రీనాథ్, అజయ్, మాలతి,మాధవి తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నేత మన్నెక్రిషాంక్‌ను పరామర్శించిన కెటిఆర్

మన్నె క్రిషాంక్‌ను పరామర్శిస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్,మల్లారెడ్డి

కంటోన్మెంట్,మార్చి 27 ప్రభాతవార్త: తెలంగాణ బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్,టీ.ఎస్.ఎం.డి.సి మాజీ చైర్మన్ మన్నెక్రిషాంక్‌ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇటీవల పికెట్ చౌరస్తాలో ధర్నా చేపట్టి దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా ప్రమాదవశాత్తూ క్రిషాంక్ కాలుకు తీవ్ర గాయాలైయ్యాయి. విషయం తెలుసుకున్న కేటీఆర్, ఎమ్మెల్యే టీ.పద్మారావు గౌడ్,మల్లారెడ్డిలు పికెట్‌లోని తన నివాసంలో మన్నెక్రిషాంక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. క్రిషాంక్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్‌ను జిహెచ్ ఎంసిలో విలీనం చేయాలని క్రిషాంక్ చేపట్టిన లక్ష సంతకాల సేకరణ డాక్యుమెంట్లను కేటీఆర్ పరిశీలించారు.

పేదలకు వరంగా సిఎం సహాయ నిధి : రాజేందర్‌రెడ్డి

లావేటి శైలజకు చెక్కును అందజేస్తున్న మాజీ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి.

నార్సింగి, మార్చి 27 ప్రభాతవార్త : నిరుపేదలకు సీఏం సహాయ నిధి వరంగా మారిందని మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. హైదర్షాకోట్‌కు చెందిన లావేటి శైలజకు రూ.26.వేల సీఏం సహాయ నిధి చెక్కును రాజేందర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదల సమస్యల పట్ల వేగంగా స్పందిస్తుందని, సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ చొరవతో దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి సీఏం సహాయ నిధి డబ్బులు వస్తున్నాయని తెలిపారు. ప్రజల కష్టాలను దూరం చేయడంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ చూపుతున్న చొరవనే ఆయనను వరుసగా నాలుగుమార్లు ఎమ్మెల్యేగా గెలిపించిందన్నారు. ఐదోసారి సైతం రాజేంద్రనగర్ నుంచి అసెంబ్లీకి వెళ్లే నేత ప్రకాశ్‌గౌడ్ మాత్రమేనని రాజేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రచారంలో కాకుండా ప్రజల గుండెల్లో ఉన్న నాయకుడు ప్రకాశ్‌గౌడ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదర్షాకోట్ పుర ప్రముఖులు సంతోష్ ముదిరాజ్, రవికాంత్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాములను దర్శించుకుంటున్న విజయ రెడ్డి



శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని

సీతారాముల కళ్యాణం మహోత్సవానికి నల్లకుంటకు వచ్చిన అంబర్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ రోహిన్‌రెడ్డిని సన్మానిస్తున్న పిసిసి మాజీ కార్యదర్శి లకిపతి యాదగిరిగౌడ్, నల్లకుంట కాంపెస్టేడ్ కార్పొరేటర్ జ్యోతి యాదగిరిగౌడ్, పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మోతె రోహిత్ తదితరులు.

శ్రీరామ నవమి సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు పల్లపు గోవర్ధన్.

ఫిల్మ్‌నగర్ నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మహేంద్రహిల్స్‌రవి కాలనీ షిరిడి సాయిబాబా దేవాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో పూజలు చేస్తున్న ఆర్టీసి మాజీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డి దంపతులు

బోయిన్‌పల్లిలో సీతారాముల కళ్యాణ వేడుకల్లో పూజలు చేస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్ తదితరులు

సికింద్రాబాద్ గణేష్ దేవాలయంలో స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఆలయ చైర్మన్ ప్రభాకర్ యాదవ్, ఈఓ రామకృష్ణ తదితరులు

ఉప్పుగూడ మల్లికార్జుననగర్‌లో జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో దివ్యాంగులను సన్మానిస్తున్న ఆలయ కోశాధికారి గుండు శ్రీకాంత్

పాతబస్తీ బండ్లగూడలో సీతారాములను దర్శించుకుంటున్న చెన్నకేశవస్వామి దేవస్థానం మాజీ చైర్మన్లు జుర్కి రాజేందర్ కుమార్, కె.నాగరాజ్

కమనీయం.. రమణీయం... సీతారాముల కల్యాణం

శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్,మల్లారెడ్డి

శ్రీ వెంకట శివ రామాలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.

బాచుపల్లి శివాలయంలో ఆలయ ధర్మకర్త దంపతులు ఆగం పాండు, ఆగం వరలక్ష్మి ల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా

ఎంహెచ్ఆర్ కాలనీలో జరిగిన శ్రీరామ నవమి వేడుకలో మైనంపల్లి హన్మంత్ రావు,ఇతర నేతలు

రాజేంద్రనగర్, హరిహర క్షేత్రంలో శ్రీసీతారాముల కల్యాణం వేడుకల్లో పాల్గొన్న అనంతచారి, వేముల రామకృష్ణ తదితరులు



నల్లకుంట పాతరామాలయంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణం వేడుకల్లో పాల్గొన్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులు, ఆలయ ప్రధాన పూజారి బ్రహ్మశ్రీ కె.అనంతచారి



శ్రీనగర్‌కాలనీలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో సీతారామస్వామి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్



దోమలగూడలో శ్రీరామ కళ్యాణోత్సవంలో పాల్గొన్న బండారు దత్తాత్రేయ

ముషీరాబాద్‌లో శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, కాంగ్రెస్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్

వీవీనగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, కాలనీ అధయక్షులు బొల్లు శ్రీనివాసరావు.

యూసుఫ్‌గూడ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ దేదిప్యా విజయ్‌కుమార్.

నిజాంపేట జర్నలిస్ట్ కాలనీలోని అభయఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. వేడుకల్లో ఉత్సవ నిర్వాహకులు సూర్య నారాయణ, సీనియర్ జర్నలిస్టులు కొలిపాక వెంకట్, నాగేంద్ర చారి, జగదీష్ గుప్తతో పాటు స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

286 డివిజన్ కుతుబుల్లాపూర్ గ్రామంలో గార్డెన్ బస్తీలో వేణుగోపాల్ నిర్వహించిన శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న కుంట సిద్ధిరాములు, బచ్చ జ్ఞానేశ్వర్, పోరు నమ్మయ సేత, చంద్రశేఖర్ రెడ్డి, జయం చారి, రమేష్ సృజన కాలని పెద్దలు ,మహిళలు

శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్,మల్లారెడ్డి

ఎస్సార్ నగర్‌లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

,రాంగోపాల్‌పేట డివిజన్‌లో సీతారామ కళ్యాణంలో పాల్గొన్న కోట నీలిమ.

పాతబస్తీ దూద్‌బౌలిలో జరిగిన శ్రీ రామ నవమి వేడుకల్లో పాల్గొన్న దూద్‌బౌలి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డి.ఆనంద్ గుప్త,టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటి చైర్మన్ పులిపాటి రాజేష్ కుమార్

సీతారాములవారి కళ్యాణంలో పాల్గొన్న జగదీశ్వర్‌గౌడ్

చిక్కడపల్లి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకలో పాల్గొన్న ఆలయ వ్యవస్థాపక వంశీయులు జి. శ్రీనాథ్ గౌడ్, సహాయ కమీషనర్ కె. రామాంజనేయులు ,భక్తులు.

సికింద్రాబాద్ ఎస్‌పి రోడ్డు గల వీర హనుమాన్ దేవాలయంలో నిర్వహిస్తున్న సీతరాముల కళ్యాణోత్సవం

వివేక్ నగర్ లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకలో పాల్గొన్న జానకి సుధాకర్, కార్యనిర్వహణాధికారి మాచర్ల దేవనాథం ,భక్తులు.

చిక్కడపల్లి కమ్యూనిటీ హాల్ లో శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాతిరి పార్థసారథి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం నిర్వహించిన దృశ్యం

మణికొండలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఫ్లోర్ లీడర్ కొండకల్ల రామకృష్ణారెడ్డి.

హైదర్షాకోట్ నర్సిహ్మస్వామి ఆలయంలో జరిగిన జానకీరాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి దంపతులు.

హిమాయత్‌నగర్‌లోని టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీసీతారాముల కళ్యాణాన్ని నిర్వహిస్తున్న పండితులు



స్వామివారిని పల్లకిలో తీసుకొస్తున్న మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి దంపతులు

కూకట్‌పల్లిలోని రామాలయం ఆలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం

ప్రేమావతిపేట గ్రామంలోని శ్రీ పాండురంగ శివాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం పాల్గొన్న రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి పొన్నమోని వల్లేష్ యాదవ్ ,మంజుల వెంకటేష్,వినోద ,తదితరులు

ఉప్పరపల్లి లోగల చైతన్య విలాస్ కాలనీ శ్రీ రామాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న ఆలయ కేర్ టేకర్ కమిటీ అధ్యక్షులు శాంతి లాల్ జోషి, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు వేణుగోపాల్,ఆడ్ హక్ కమిటీ ప్రతినిధులు వద్ధుకీ,ఆదర్శ శుక్ల, మేకల వనిత రెడ్డి, స్వప్న,ఇతర భక్తులు

అత్తాపూర్ రాంబాగ్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరిగిన సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,స్థానిక యువకులు,భక్తులు

గాంధీనగర్ స్ట్రీట్ నెంబర్ 12 లో బిజెపి సీనియర్ నేతలు పాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న గాంధీనగర్ మాజీ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

నవత్ నగరోలోని తులసి నగర్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద శ్రీసీతారామచంద్ర మూర్తులకు బల్కంపేట ఎల్లమ్మ దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు ఎం.ఆంజనేయులు యాదవ్ సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మహిళల రాజకీయ ప్రాధాన్యానికి కేంద్రం కీలక చర్యలు

జూబ్లీహిల్స్, మార్చి 27, ప్రభాతవార్త: దేశంలో మహిళలకు రాజకీయంగా మరింత ప్రాధాన్యం కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోందని బీజేపీ మహిళా మోర్చా జాతీయ నాయకురాలు, తమిళనాడు రాష్ట్ర ఎన్నికల ఇంచార్జి డాక్టర్ పద్మ వీరపనేని పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ, 2011 జనగణన ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. 2029 సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని లోక్‌సభ స్థానాల సంఖ్యను 800కు పైగా పెంచే ప్రణాళిక ఉందన్నారు. ఇందులో భాగంగా 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. దీని ప్రకారం సుమారు 816 లోక్‌సభ స్థానాల్లో దాదాపు 273 నియోజకవర్గాలు మహిళలకు కేటాయించే అవకాశం ఉందన్నారు. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణతో పాటు డిలిమిటేషన్ కమిషన్‌కు సంబంధించిన బిల్లును ఈ వారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశముందని తెలిపారు. "నారి శక్తి" అంశం రాజకీయంగా అత్యంత ప్రాధాన్యం సంతరించుకుందని ఆమె పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాజకీయ అవకాశాలు విస్తరించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి డాక్టర్ పద్మ వీరపనేని కృతజ్ఞతలు తెలిపారు.

బహదూర్‌పురలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలి

హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీలో నూతనంగా నియమించ బడిన నాయకులతో సమావేశమైన బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్

చార్మినార్, మార్చి 27 ప్రభాతవార్త : హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటిలో బహదూర్‌పుర నియోజకవర్గానికి చెందిన 19 మందికి పలు పదవులు లభించాయి. కొత్తగా నియమితులైె కాంగ్రెస్ నాయకులను శుక్రవారం దూద్‌బౌలిలో జరిగిన సమావేశంలో బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయటానికి అందరు ఐకమత్యంగా పాటు పడాలని కోరారు. హైదరాబాద్ డిసిసి ఉపాధ్యక్షులుగా మీర్ మొహమ్మద్ అలీషాన్, తిరుపుతి చంద్రశేఖర్, డిసిసి ప్రధాన కార్యదర్శులుగా రామకృష్ణ, షేక్ గులాం నబీ, అష్ఫాక్ మొహియుద్దీన్, జి.నవీన్ కుమార్, అధికార ప్రతినిధిగా న్యాయవాది జాకర్ హుస్సేన్, కార్యదర్శులుగా శారదా శెట్టి, సయ్యద్ వాజిద్ అలీ, ఖాజీ మొహమ్మద్ ఇబ్రహీం, గద్ద మీద రమేష్, మొహమ్మద్ సలీమ్ అలియాస్ జబ్బార్, యమగాని జయానంద్ గౌడ్, షేక్ చాం ద్, మొహమ్మద్ హమీదుద్దీన్, షేక్ షంషుద్దీన్, డిసిసి కార్యవర్గ సభ్యు లుగా ఎంఎ అహ్మద్‌ఖాన్ మొహమ్మద్ జహంగీర్, గడిగె కృష్ణవేణి నియమితులయ్యారు.

కొంపల్లిలో గేమ్‌పాయింట్ కొత్త స్పోర్ట్స్ సెంటర్

హైదరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త: సాంకేతికతతో కూడిన క్రీడా సేవల సంస్థ గేమ్‌పాయింట్ హైదరాబాద్‌లోని కొంపల్లిలో అత్యాధునిక స్పోర్ట్స్ సెంటర్ ప్రారంభించింది. ఇప్పటికే హైదరాబాద్, వరంగల్ నగరాల్లో ప్రొఫెషనల్ స్పోర్ట్స్ సెంటర్లను నిర్వహిస్తున్న ఈ సంస్థ తాజా తన నెట్‌వర్క్‌ను 13 కేంద్రాలకు పెంచుకుంది. కొంపల్లిలో అత్యాధునిక మల్టీస్పోర్ట్ సెంటర్ ను వి.సి.మింట్ ప్రతినిధి ఆదిత్య వూచి, సుచిత్ర అకాడమీ వ్యవస్థాపకుడు ప్రవీణ్ రాజు ప్రారంభించారు. నగరంలో అతి పెద్ద గేమ్ పాయింట్ సెంటర్ అయిన ఇందులో బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్, క్రికెట్, ఫుట్‌బాల్ వంటి క్రీడలకు అంతర్జాతీయ స్థాయి వసతులు ఉన్నాయి. ఈసెంటర్ చిన్నారులు, పెద్దలకు ప్రొఫెషనల్ ట్రైనింగ్ అందించడమే కాకుండా బుక్‌అండ్‌ప్లే పద్ధతిలో అందరికీ అందుబాటులో ఉంటుంది. హైదరాబాద్‌ను దేశంలోనే అత్యుత్తమ క్రీడా నగరంగా మార్చడమే తమ లక్ష్యమని గేమ్ పాయింట్ వ్యవస్థాపకులు ఆదిత్య రెడ్డి, సిద్ధార్థ్ రెడ్డి ఈ సందర్భంగా చెప్పారు. రానున్న నెలలో మరో మూడు కొత్త కేంద్రాలను ప్రారంభించాలని గేమ్‌పాయింట్ నిర్ణయించింది. క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని, యువత అభివృద్ధికి ఇలాంటి వేదికలు అవసరమని ఆదిత్య వూచి తెలిపారు. నగరం నలుమూలలా క్రీడా సంస్కృతిని బలోపేతం చేసేందుకు ప్రవీణ్ రాజు తన మద్దతు ప్రకటించారు.

గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో చిర్రా రవీందర్‌యాదవ్ బేటీ

శేరిలింగంపల్లి, మార్చి 27 ప్రభాతవార్త

రాష్ట్ర గవర్నర్‌ను సత్కరిస్తున్న చిర్రా రవీందర్‌యాదవ్

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నేత, ఉద్యమకారులు చిర్రా రవీందర్ బేటీ అయ్యారు. లోక్‌భవన్‌లో మర్యాద పూర్వకంగా గవర్నర్‌ను కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ శివప్ర తాప్‌ను ఘనంగా సత్క రించి, శ్రీ వెంకటేశ్వరస్వామివారి ప్రతిమ జ్ఞాపికను గౌరవం గాఅందజేశారు. తెలంగాణలో తొలిసారి ఘనంగా మహాష్టమి ఫలహార వేడుకలు జరుగు తుండగా, చైత్ర నవరాత్రి మహాష్టమి ఫలహార వేడుకల్లో గవర్నర్ ఆహ్వానం మేరకు వారితో పాటు హాజరవడం జరిగిందని రవీందర్ యాదవ్ తెలిపారు. దివ్యశక్తి ఆరాధనకు ప్రతీకగా మహాష్టమి నిలుస్తుందన్నారు. అమ్మవారి శక్తి స్వరూపమైన దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ మనలోని అజ్ఞానం, అహంకారం దుర్గుణాలను తొలగించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

యువకళాకారుల ప్రోత్సాహానికి తెలుగు వర్సిటీ వేదిక - రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు

సింగపంగ ప్రభాకర్‌కు రంగస్థల యువపురస్కారం ప్రదానం చేస్తున్న కోట్ల హనుమంతరావు, రఘు, పద్మప్రియ తదితర అతిథులు

నాంపల్లి, మార్చి 27 ప్రభాతవార్త : రంగస్థల కళల అభివృద్ధికి, రంగస్థల, యువకళాకారుల ప్రోత్సాహానికి తెలుగు విశ్వవిద్యాలయం ఒక మంచి వేదికని సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు అన్నారు. నాంపల్లిలోని విశ్వవిద్యాలయ ప్రాగణం విశ్వవిద్యాలయ రంగస్థల కళలశాఖ ఆధ్వర్యంలో డా. నందమూరి తారక రామారావు కళావేదికలో ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కోట్ల హనుమంతరావు ప్రముఖ రంగస్థల నటుడు, దర్శకుడు, రచయిత, కళాకారుడు, పరిశోధకుడు సింగపంగ థియేటర్ నిర్వాహకుడు సింగపంగ ప్రభాకర్‌ను రంగస్థలరంగంలో నాటకాలు, శిక్షణాశిబిరాలు, బాలల థియేటర్ కార్యక్రమాలు, లఘుచిత్రాలవంటి విభిన్నరంగాల్లో ప్రతిభను చాటుకుంటూ యువతను ప్రోత్సహిస్తున్న ఆయన విశేషసేవలు, కృషి, నిబద్ధతకు గుర్తింపుగా ఘనంగా సత్కరించి విశ్వవిద్యాలయ ప్రతిష్ఠాత్మక జె.ఎల్.నరసింహారావు రంగస్థల యువపురస్కారం ప్రదానంచేసి ఎంతగానో అభినందించారు. ప్రస్తుతం ప్రభాకర్ తెలుగు విశ్వవిద్యాలయంలో మాస్టర్ ఫెర్ఫార్మింగ్ ఆర్ట్స్ పూర్తిచేసి పిహెచ్‌డి చేస్తుండడం విశేషం. విశ్వవిద్యాలయం 2010లో ప్రారంభించిన యువపురస్కారం ఎంతోమంది యువ రంగస్థల కళాకారులకు స్ఫూర్తిని అందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. అరికెపూడి రఘు, శ్రీధర్ బీచరాజు తదితరులు పాల్గొనగా ఆచార్య పద్మప్రియ సమన్వయకర్తగా వ్యవహరించారు. సభకుముందు ఎం.బి.ఎస్.హరనాధ్‌రావు రచన, ఎ.సాయికిరణ్ దర్శకత్వంలో రూపొందిన బూచి నాటక ప్రదర్శన ఆహుతులను అలరించింది.

రవీంద్ర భారతిలో అలరించిన పద్య నాటకాలు

కూకట్‌పల్లి, మార్చి 27, ప్రభాతవార్త తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో ఎటిఎమ్, హైదరాబాద్ వారి ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలు శ్రీ త్యాగరాయ గానసభలో గురువారం సాయంత్రం ప్రారంభమై రాత్రి వరకు ఘనంగా జరిగాయి. శ్రీకృష్ణ రాయబారం నాటకం, తులాభారం, సత్య హరిశ్చంద్ర నాటకాలు ఆహుతులను విశేషంగా ఆకర్షించాయి. సంస్థ ప్రెసిడెంట్ సంగీ తం, దర్శకత్వం నిర్వహించిన ఈ నాటకాలకు టి. వీరబ్రహ్మం పూర్తి సహకారం అం దించారు. అనంతరం ప్రముఖ కళాకారులు, కళాపోషకులు అయిన టి నాగిరెడ్డి దంప తులకు ఘన సన్మానం తదనంతరం విశిష్ట అతిథులకు, కళాకారులకు సన్మానాలు, జ్ఞాపికల బహూకరణ జరిగింది. ప్రెసిడెంట్, ఎటిఎమ్ డా. నామా చంద్రబాబు నాయుడు నిర్వహణలో వైస్ ప్రెసిడెంట్ ఐ. మనోహర రాజు, సెక్రటరీ సాయిలక్ష్మీ చాగంటి తోడ్పాటునందించారు. ఎటిఎమ్ సభ్యులు, డా. చంద్రబాబు నాయుడు శిష్యులు కార్యక్రమా న్ని పర్యవేక్షి ంచారు.

పట్టుబడిన వాహనాల వేలం

ఎల్.బి.నగర్, మార్చి 27 ప్రభాతవార్త: వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను వేలం వేస్తున్నట్లు సరూర్‌నగర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి ప్రకటన విడుదల చేశారు. సరూర్‌నగర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ రకాల కేసులలో పట్టుబడ్డ ఏడు వాహనాలు, చట్ట ప్రకారం నిబంధనల మేరకు ఈనెల 28వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు వేలం వేయడం జరుగుతుందన్నారు. తగిన సమాచారం కోసం 8712658746 ఫోన్ ద్వారా గానీ, లేదా నేరుగా గానీ సంప్రదించాలని ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

చాధర్‌ఘాట్ రామాలయంలో సీతారామ కళ్యాణోత్స వేడుకలో పాల్గొన్న కూచిపూడి

జలమండలి ప్రహరీ కూల్చిన అగంతకులపై కేసు నమోదు

జూబ్లీహిల్స్, మార్చి 27, ప్రభాతవార్త: బంజారాహిల్స్ రోడ్డునెంబర్10లోని జలమండలి కార్యాలయ ప్రహరీగోడను గుర్తుతెలియని వ్యక్తులు కూల్చడంపై బంజారాహిల్స్ పోలీసెస్టేషన్లో కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం... బంజారాహిల్స్ లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ఎదురుగా జలమండలికి ఎకరం 20 గుంటల స్థలం చుట్టూ జలమండలి అధికారులు ప్రహరీగోడ నిర్మించారు. శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు ఈ స్థలంలో ప్రహరీగోడను కూల్చివేశారు. సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ సర్కిల్ బంజారాహిల్స్ వార్డు జలమండలి మేనేజర్ ఆర్. అభిషేక్ రెడ్డి బంజారాహిల్స్ పోలీసేస్టేషన్లో ఫిర్యాదు చేశారు. గతంలోనూ గుర్తుతెలియని వ్యక్తులు ఇదే తరహాలో రెండు సార్లు ఈ స్థలం కబ్జా చేసేందుకు యత్నించారని, బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రహరీగోడను కూల్చివేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు పోలీసులు ప్రహరీగోడ కూల్చిన వ్యక్తులపై బీఎన్ఎస్ సెక్షన్ 329 (3), 324 (4), 3 ఆఫ్ పీడీపీపీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రహరీగోడ కూల్చిన వ్యక్తులను సీసీ కెమెరాల ద్వారా గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. స్థలం విలువ దాదాపుగా రూ.100 కోట్లు ఉంటుందని, స్థలం కబ్జా చేసేందుకు గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు జరుగుతుండగా కొంతమంది కబ్జాదారులను గతంలోనే పోలీసులు గుర్తించి కేసులు నమోదు చేసినా అరెస్టు చేయకపోవడంతో నిందితులు పెట్రేగిపోతున్నట్లుగా జలమండలి అధికారులు ఆరోపిస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE-CUM-JUDICIAL MAGISTRATE OF 1st CLASS, AT MALKAJGIRI
O.S. No. 322 of 2026
BETWEEN
1. Smt. Vangapalli Sathya Priya, W/o. late V. Muralidhar Rao, aged about 72 years, Occ: House wife, R/o. H.No. 12-638/3, Reddy Colony, Hanuman Nagar, Mancherial, Dist: Mancherial. Telangana State - 504 208.
2. Smt. Chennamaneni Sarala, W/o. Ch. Prabhakar Rao, aged about 70 years, Occ: House Wife, R/o. H.No. 3-1-752, Chaithanyapuri, Karimnagar Town, Karimnagar - 505 001, T.G
3. Smt. Munagala Hari Priya, W/o. M. Vishnu Vardhan Rao, aged about 68 years, Occ: House wife, R/o. H.No. 1A, K.J.R. Complex, Daimond Point, Secunderabad - 500009, Telangana State. ...Plaintiffs
AND
1. The Tahsildar / MRO, Alwal Mandal, Medchal-Malkajgiri District.
2. All Concerned. ...Defendants
PUBLIC NOTICE
The general public are hereby informed that Plaintiffs has filed a **Suit for declaration to declare that they are the legal heirs of** late Juvvadi Padmaja Bai, W/o. late Juvvadi Sudhakar Rao, is mother of Plaintiff No. 1 to 3 before the Hon'ble Principal Junior Civil Judge-cum-Judicial Magistrate of Ist Class Court, at Malkajgiri, in OS No. 226 of 2026 and the same is posted to **13-04-2026 at 10.30 AM** for appearance personally or through an Advocate for Objections if any. There after the objections if any cannot be entertained in what so ever manner in this case otherwise, the Hon'ble Court will be decided the above case on merits according to procedure and law.
\\BY ORDER OF THE COURT//
Sd/- CH. SHYAM SUNDER RAO
V. HANUMAIAH
Advocates
O/o. Flat No. 1, Block No.3, Rama Raja Nagar Colony, Suchitra 'X' Road, Medchal Road, Medchal-Malkajgiri District. T.S.
Mobile No. 9959190016 / 8328037027.

జైశ్రీరాం నినాదాలతో మారుమ్రోగిన నగరవీధులు..

శోభయాత్రలో పాల్గొన్న బిజెపి నాయకులు డి.గోపాల్‌జీ తదితరులు

ప్రభాతవార్త, అబిడ్స్ ప్రతినిధి: జైశ్రీరాం నినాదాలతో మారుమ్రోగిన పురవీధులు... శ్రీరామనవమిని పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించిన శోభయాత్రలో జైశ్రీరాం, జై శ్రీరాం నినాదాలు చేస్తూ గోషామహల్ నియోజకవర్గంలోనిబేగంబజార్, గౌలిగూడ, బర్తన్‌బజార్, సిద్దింబర్‌బజార్ ఈ ప్రాంతాలు పూర్తిగా దద్దరిల్లి పోయాయి. రకరకాలైన భాజభంత్రీలతో యువకుల కేరింతలు, నృత్యాలు ఊరేగింపులో అట్టహాసంగా కనిపించాయి. దూల్‌పేటనుంచి మొదలుకుని హన్‌మాన్‌టేకిడి రహదారుల ఇరువైపుల్లా పలుస్వచ్ఛంద సంస్థలు ప్రసాదాలు, మంచినీటి ప్యాకెట్లను భక్తులకు అందచేశారు. భక్తులతో ఈ ప్రాంతాలు పూర్తిగా కిక్కిరిసిపోయాయి. ఉదయం నుంచి అంతగా కనిపించని భక్తులు సాయ ం త్రం నాలుగు గంటలనుంచి పెద్ద ఎత్తున్న తరలిరావడంతో ఆయా ప్రాంతాలలోఅధికంగా కనిపించింది. దీంతో పోలీసులు శోభ యాత్ర త్వతరిగతిన తరలించేలా చర్యలు తీసుకున్నా రు. ఈసందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించారు. శోభయాత్రలో సీతారాముడు, లక్ష్మన్, హన్‌మంత్‌లతో పాటు పలు దేవత వేషదారణ భక్తులను మంత్ర ముగ్ధులను చేసింది. శోభయాత్రలో 15 అడుగుల శ్రీరాముడి విగ్రహం చూపురులను ఆకట్టుకుంది.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR TGHB COMPLEX 1st FLOOR M.J. MARKET CIRCLE HYDERABAD.
ABR/CF NO. HD. 247 OF 2025
Between:
M/s. NORTH EAST CHIT FUND SERVICES PVT LTD, SECUNDERABAD BRANCH, NE[illegible] ...Disputant
AND
M/s. PRAGNA ECO SPACES & OTHERS ...Opponents
To,
1. Pragna Eco Spaces, represented by its Director, Mr. Hari Prasad Reddy Varma, S/o. Tirupathi Reddy Varma, R/o. Flat No.304, Jaya Bharathi Kalpana, Main Road, Miyapur, Telangana - 500049.
2. Mr. Hari Prasad Reddy Varma, S/o. Tirupathi Reddy Varma, Flat No.003, N.R. Elite Apartments, Harlur Road, Ambalipura, Bangalore South, Bangalore, Karnataka - 560102.
3. Mr. Vijaya Bhaskar Reddy, S/o. Sudhakar Reddy, R/o. 1-77, Nadimpalle, Pedagola Palle, Prakasam, Andhra Pradesh - 523228.
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. [illegible]. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 22.04.2026 at 1:00 PM failing which the matter will be decided exparte in accordance with law.
//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
Sd/- K. VIJAYENDER REDDY
ADVOCATE
#6-2-2/1, KLR Complex, Near Kanaka Durga Temple, Sri Bhagya Laxmi Colony, (O.U Colony), Manikonda, R.R. District-500089.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, TGHB COMPLEX, 1st FLOOR, M.J. MARKET CIRCLE, HYDERABAD.
ABR/CF NO. HD. [illegible] OF 2025
Between:
M/s. NORTH EAST CHIT FUND SERVICES PVT LTD, SECUNDERABAD BRANCH, NE[illegible] ...Disputant
AND
Mr. PEDDI DHARMA BHIKSHAM & OTHERS ...Opponents
To,
1. Mr. Peddi Dharma Bhiksham, S/o. Peddi Ramaiah, R/o. P.No.207, Srinivasa Towers, Near Bagh Colony, Nalgonda - 508 [illegible] (Mobile No. [illegible])
2. Mr. Rapolu Ravi, S/o. R. [illegible], R/o. P.No.45, SBH Colony, L.B.Nagar, Ranga Reddy - 500074 (Mobile No. [illegible])
3. Mr. Gaje Ramesh Kumar, S/o. G. Venkateshwarlu, R/o. Flat No. [illegible], C-Block, Satya City APTS, [illegible] Ranga Reddy - 500 074 (Mobile No. [illegible])
4. Mr. Mandal Lingaiah, S/o. M. [illegible], R/o. H.No.1-227, [illegible], Nalgonda - 508 [illegible] (Mobile No. [illegible])
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 15,79,937/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 22.04.2026 at 1:00 PM failing which the matter will be decided exparte in accordance with law.
//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
Sd/- K. VIJAYENDER REDDY
ADVOCATE
#6-2-2/1, KLR Complex, Near Kanaka Durga Temple, Sri Bhagya Laxmi Colony, (O.U Colony), Manikonda, R.R. District-500089.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, TGHB COMPLEX, 1st FLOOR, M.J. MARKET CIRCLE, HYDERABAD.
ABR/CF NO. HD. [illegible] OF 2026
Between:
M/s. NORTH EAST CHIT FUND SERVICES PVT LTD, SECUNDERABAD BRANCH, NE[illegible] ...Disputant
AND
M/s. PRAGNA ECO SPACES & OTHERS ...Opponents
To,
[illegible]
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. [illegible]. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 22.04.2026 at 1:00 PM failing which the matter will be decided exparte in accordance with law.
//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
Sd/- K. VIJAYENDER REDDY
ADVOCATE
#6-2-2/1, KLR Complex, Near Kanaka Durga Temple, Sri Bhagya Laxmi Colony, (O.U Colony), Manikonda, R.R. District-500089.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, TGHB COMPLEX, 1st FLOOR, M.J. MARKET CIRCLE, HYDERABAD.
ABR/CF NO. HD. [illegible] OF 2026
Between:
M/s. NORTH EAST CHIT FUND SERVICES PVT LTD, SECUNDERABAD BRANCH, NE[illegible] ...Disputant
AND
M/s. PRAGNA ECO SPACES & OTHERS ...Opponents
To,
[illegible]
Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. [illegible]. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 22.04.2026 at 1:00 PM failing which the matter will be decided exparte in accordance with law.
//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
Sd/- K. VIJAYENDER REDDY
ADVOCATE
#6-2-2/1, KLR Complex, Near Kanaka Durga Temple, Sri Bhagya Laxmi Colony, (O.U Colony), Manikonda, R.R. District-500089.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, TGHB COMPLEX, 1st FLOOR, M.J. MARKET CIRCLE, HYDERABAD.
ABR/CF NO. HD. 310 OF 2025
Between:
M/s. NORTH EAST CHIT FUND SERVICES PVT LTD, SECUNDERABAD BRANCH, NE[illegible] ...Disputant
AND
Mr. MUZAMIL AHMED & OTHERS ...Opponents
To,
[illegible]
//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
Sd/- K. VIJAYENDER REDDY
ADVOCATE
#6-2-2/1, KLR Complex, Near Kanaka Durga Temple, Sri Bhagya Laxmi Colony, (O.U Colony), Manikonda, R.R. District-500089.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, TGHB COMPLEX, 1st FLOOR, M.J. MARKET CIRCLE, HYDERABAD.
ABR/CF NO. HD. 311 OF 2025
Between:
M/s. NORTH EAST CHIT FUND SERVICES PVT LTD, SECUNDERABAD BRANCH, NE[illegible] ...Disputant
AND
Mr. VARIGANTI DILIP KUMAR & OTHERS ...Opponents
To,
[illegible]
//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
Sd/- K. VIJAYENDER REDDY
ADVOCATE
#6-2-2/1, KLR Complex, Near Kanaka Durga Temple, Sri Bhagya Laxmi Colony, (O.U Colony), Manikonda, R.R. District-500089.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, TGHB COMPLEX, 1st FLOOR, M.J. MARKET CIRCLE, HYDERABAD.
ABR/CF NO. HD. 312 OF 2025
Between:
M/s. NORTH EAST CHIT FUND SERVICES PVT LTD, SECUNDERABAD BRANCH, NE[illegible] ...Disputant
AND
Mr. DARGODI SANDHYA RANI & OTHERS ...Opponents
To,
[illegible]
//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
Sd/- K. VIJAYENDER REDDY
ADVOCATE
#6-2-2/1, KLR Complex, Near Kanaka Durga Temple, Sri Bhagya Laxmi Colony, (O.U Colony), Manikonda, R.R. District-500089.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, TGHB COMPLEX, 1st FLOOR, M.J. MARKET CIRCLE, HYDERABAD.
ABR/CF NO. HD. [illegible] OF 2025
Between:
M/s. NORTH EAST CHIT FUND SERVICES PVT LTD, SECUNDERABAD BRANCH, NE[illegible] ...Disputant
AND
Mr. SYED SADDAM AHMED & OTHERS ...Opponents
To,
[illegible]
//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
Sd/- K. VIJAYENDER REDDY
ADVOCATE
#6-2-2/1, KLR Complex, Near Kanaka Durga Temple, Sri Bhagya Laxmi Colony, (O.U Colony), Manikonda, R.R. District-500089.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, TGHB COMPLEX, 1st FLOOR, M.J. MARKET CIRCLE, HYDERABAD.
ABR/CF NO. HD. 307 OF 2025
Between:
M/s. NORTH EAST CHIT FUND SERVICES PVT LTD, SECUNDERABAD BRANCH, NE[illegible] ...Disputant
AND
Mr. MOHAMMED SABBER & OTHERS ...Opponents
To,
[illegible]
//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
Sd/- K. VIJAYENDER REDDY
ADVOCATE
#6-2-2/1, KLR Complex, Near Kanaka Durga Temple, Sri Bhagya Laxmi Colony, (O.U Colony), Manikonda, R.R. District-500089.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, TGHB COMPLEX, 1st FLOOR, M.J. MARKET CIRCLE, HYDERABAD.
ABR/CF NO. HD. 308 OF 2025
Between:
M/s. NORTH EAST CHIT FUND SERVICES PVT LTD, SECUNDERABAD BRANCH, NE[illegible] ...Disputant
AND
Mr. RISHAB JAIN & OTHERS ...Opponents
To,
[illegible]
//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
Sd/- K. VIJAYENDER REDDY
ADVOCATE
#6-2-2/1, KLR Complex, Near Kanaka Durga Temple, Sri Bhagya Laxmi Colony, (O.U Colony), Manikonda, R.R. District-500089.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, TGHB COMPLEX, 1st FLOOR, M.J. MARKET CIRCLE, HYDERABAD.
ABR/CF NO. HD. [illegible] OF 2025
Between:
M/s. NORTH EAST CHIT FUND SERVICES PVT LTD, SECUNDERABAD BRANCH, NE[illegible] ...Disputant
AND
Mr. SOULIKAR PRAKASH & OTHERS ...Opponents
To,
[illegible]
//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
Sd/- K. VIJAYENDER REDDY
ADVOCATE
#6-2-2/1, KLR Complex, Near Kanaka Durga Temple, Sri Bhagya Laxmi Colony, (O.U Colony), Manikonda, R.R. District-500089.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, TGHB COMPLEX, 1st FLOOR, M.J. MARKET CIRCLE, HYDERABAD.
ABR/CF NO. HD. 390 OF 2025
Between:
M/s. NORTH EAST CHIT FUND SERVICES PVT LTD, SECUNDERABAD BRANCH, NE[illegible] ...Disputant
AND
Mr. V ANURADHAMMA & OTHERS ...Opponents
To,
[illegible]
//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
Sd/- K. VIJAYENDER REDDY
ADVOCATE
#6-2-2/1, KLR Complex, Near Kanaka Durga Temple, Sri Bhagya Laxmi Colony, (O.U Colony), Manikonda, R.R. District-500089.

తెలుగు సినిమా డిజిటల్ వెబ్ సిరీస్ డ్రైవర్ల యూనియన్ నేతలపై కేసు నమోదు

జూబ్లీహిల్స్, మార్చి 27, ప్రభాతవార్త: తెలుగు సినిమా డిజిటల్ వెబ్ సిరీస్ డ్రైవర్ల యూనియన్‌కు చెందిన నేతలపై బంజారాహిల్స్ ఠాణాలో కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. యూనియన్ అధ్యక్షుడు బి. సీతారాం, కార్యదర్శి మహబూబ్ బేగ్ అలియాస్ కదిరి బాషా, పి. వెంకటేష్ కలిసి సభ్యుల పేర్లపై వారి అనుమతి లేకుండా ఫిక్స్ డిపాజిట్లు తెరిచి, అనంతరం ఆ డబ్బులను ఉపసంహరించుకుని దాదాపు రూ.70 లక్షలు దుర్వినియోగం చేశారు. ఈ విషయంపై ప్రశ్నించగా, భూమి కొనుగోలు పేరుతో తప్పుడు వివరాలు ఇచ్చి సభ్యులను మభ్యపెట్టారని, అలాగే ఫిర్యాదు చేసిన వ్యక్తిని బెదిరించి, వేధించి, యూనియన్ నుంచి సస్పెండ్ చేసినట్లు బాధితుడైన బాలానగర్‌కు చెందిన డ్రైవర్ సూరియా రమేష్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా, తనపై దాడి చేశారని, ఈ ఘటన ఈ నె 23కు ముందు ఇందిరానగర్‌లో జరిగినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు 318(4), 316(2), 351(2) రెడ్ విత్ 3(5) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సినీనటుడు చిరంజీవిపై ఇన్‌స్టా పోస్టు.. కేసు నమోదు

జూబ్లీహిల్స్, మార్చి 27, ప్రభాతవార్త: సినీనటుడు చిరంజీవిపై ఇన్‌స్టాగ్రామ్‌లో అభ్యంతరకర పోస్టు పెట్టిన ఒక వ్యక్తిపై జూబ్లీహిల్స్ ఠాణాలో కేసు నమోదైంది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. సినీనటుడు చిరంజీవిపై ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో సూరిబాబు అనే వ్యక్తి తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో అభ్యంతరకర సందేశాన్ని, ఫొటోను పోస్టు చేశాడు. దానిని గమనించిన ఇంటీరియర్ డిజైనర్ అయిన గూడెపు భాస్కర్ సాయి(22) తొలగించాలని నిందితుడికి సందేశం పంపాడు. తొలగించకపోవడంతో 17వ ఏసీజేఎం కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినందుకు కోర్టు ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE PRL SPECIAL COURT IN THE CADRE OF DISTRICT JUDGE FOR TRIAL AND DISPOSAL OF COMMERCIAL DISPUTES HYDERABAD
C.E. P NO: 22 OF 2017
IN
ARC. NO: 885 OF 2014
Between:
M/s SHRIRAM CITY UNION FINANCE LTD. (Himayathnagar Branch) ...DECREE HOLDER
AND
Syed Hasim Educational Society & Another ...JUDGMENT DEBTORS
To
3. Afshan Moubeen W/o Syed Abdul Khader, aged about Major R/o 16-4-71, Chanchalguda, Malakpet, Hyderabad. ...JDR NO. 03
TO WHOMSOEVER IT MAY BE CONCERN
In the above mentioned EP, the below mentioned property is brought for Sale to realize the Decree Debt of **Rs. 2,83,76,221.** Auction is going to be held on 21/04/2026 AT COURT PREMISES AT 10.30 A.M. Therefore whoever is interested in purchasing the property can attend and participate in the bid which is opened to everyone.
SCHEDULING PROPERTY OF JDR NO.03
Schedule-A: All that the House bearing No.16-4-69, Ward-16, Block-4, to the extent of 95 Sq Yards, Situated at Azampura, Hyderabad, T.S and Bounded by: EAST: Neighbours House, WEST: Road, NORTH: Neighbours House, SOUTH: Portion of H.No.16-4-69
Schedule-B: All that the House bearing No.16-4-70,Ward-16, Block -4, to the extent of 414 Sq Yards, Built: 1049 Sq ft situated at Azampura, Hyderabad, T.S and Bounded by: EAST: H.No.16-4-69, WEST: H.No.16-4-71, NORTH: Dead Line, SOUTH: Lane & Neighbours House
The terms and conditions of the sale may be ascertained from the Bailiff of the said court.
(BY ORDER OF THE COURT)
S. RAVI KANTH, Advocate, Hyderabad
COUNSEL FOR DECREE HOLDER

IN THE COURT OF THE HON'BLE V SR. CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD.
E.P.No. 144 Of 2024
IN
ABR/CF/No. 511 Of 2021
Between:-
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Velachery Branch ...Decree Holder
And
Mrs. Rubina Ameer & Others., ...Judgment Debtors
To
Mr. Nawaz Ahmed Khan, S/o. Yousuf Ali Khan, R/o. H.No.16-2-509, Palton, Malakpet, (Near LIC Office), Hyderabad. ...JDR.No.5
Please take notice that the above Execution Petition filed against you for recovery an amount **Rs.45,01,820/- (Rupees Forty Five Lakhs One Thousand Eight Hundred Twenty Only)** and the same is posted to **23.04.2026** for your appearance before this Hon'ble Court at 10.30 A.M. If you fail to attend before this Hon'ble Court on that day, the matter will be heard and decided exparty.
// BY ORDER OF THE COURT //
R. CHAKRADHAR
ADVOCATE FOR DECREE HOLDER
H.No.6-1-295/1, PADMARAO NAGAR, HYDERABAD.

మారుతి మందిర్‌లో ఘనంగా శ్రీసీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణం

స్వామివారి కల్యాణంలో పాల్గొన్న దేవాలయం ధర్మకర్తలు చిట్టంవల్లి కిరణ్ కుమార్, గౌని చంద్రయ్య, బొట్టు శ్రీనివాస్ తదితరులు

మలక్ పేట , మార్చ్ 27, ప్రభాతవార్త:
దిల్ షుక్ నగర్ శ్రీ మారుతి మందిర్ దేవాలయంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవాలయం ధర్మకర్తలు చిట్టంపల్లి కిరణ్ కుమార్, గౌని చంద్రయ్య, బొట్టు శ్రీనివాస్, నరేందర్ తదితరులు శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టంపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా నిర్వహించామనితెలిపారు. మారుతి మందిర్ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రవీందర్ రెడ్డి, సూపర్ వైజార్ గోవర్ధన్, ఆలయ అర్చకులు ప్రహ్లాద్ శర్మలతోపాటు నాయకులు బద్దం సురేందర్ రెడ్డి, ధర్మేందర్, సాయికిరణ్, సంతోష్, చిట్టి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

సీతారాముల కళ్యాణంలో టిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ తదితరులు

ఎల్.బి.నగర్, మార్చి 27 ప్రభాతవార్త:
శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని వేలాదిమంది భక్తుల కోలాహరం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలు బస్తీలలో జరిగిన శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకలలో మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించి, పురోహితుల ఆశీర్వచనాన్ని పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకొని రామరాజ్య స్థాపనకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండూరు శ్రీనివాస్, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, రామాచారి, మురళీధర్‌రెడ్డి, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

సీతారాముల కళ్యాణాన్ని నిర్వహిస్తున్న వేద పండితులు

హుడాకాంప్లెక్స్,27 మార్చి, ప్రభాతవార్త :
శ్రీరామనవమి సందర్భంగా సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వరకాలనీలో గల శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరాలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితులు వంశీధరాచార్యులు, రామక్రిష్ణామా చార్యులు, శ్యాంసుందర్‌ల వేదోచ్చరణల మధ్య జరిగిన సీతారాముల కళ్యాణాన్ని తిలకించడానికి రెండుకనులు సరిపోలేదు. ఉదయంనుడే భక్తులు అలయానికి పోటెత్తడంతో అలయపరిసరాలన్ని భగవన్నామస్మరణతో మారుమ్రోగాయి.కళ్యాణం అనంతరం నిర్వహించిన అన్నసంతర్పణలో భక్తులు అందరు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.అలయ కమిటీ భక్తులను ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో అలయ ఛైర్మన్ దర్పల్లి అశోక్, కాలనీ అధ్యక్షుడు గండు ధనంరెడ్డి, అలయ వైస్ ఛైర్మన్ ఎం.శాంతిప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎం.నాగభూషన్‌రావు, కోశాధికారి ఆర్.శ్రీమన్నారాయణ, జాయింట్ సెక్రెటరి తులసీ క్రిష్ణమూర్తి, సభ్యులు మారోజు శ్రీనివాస్‌రావు, కణకారావు, భోగేశ్వర్‌రావు, సుబ్బారావు, టి.శ్రీనివాస్‌రావు, ఎం.సుధాకర చారి, ఎం.నరేశ్, సప్పిడి గోవర్ధన్‌రెడ్డి, కిరణ్ యాదవ్, సురేందర్‌రాజులతో పాటు కాలనీ వాసులు, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

స్వామివారి సంపూర్ణ అనుగ్రహంతో సర్వవిఘ్నాలు తొలగిపోతాయి

బిజెపి డివిజన్ అధ్యక్షులు రామ్ ప్రదీప్ మునుగంటి

మీర్‌పేట్ డివిజన్ పరిధిలో పలు ఆలయాలలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాంప్రదీప్ బృందం...

కుషాయిగూడ,మార్చ్ 27,ప్రభాతవార్త...
శ్రీ రామచంద్ర మూర్తి కళ్యాణ మహోత్సవం లోక కళ్యాణంగా పరిగణించబడి సర్వవిఘ్నాలు తొలగిపోతాయని బిజెపి మీర్పేట్ హెచ్చి కాలనీ డివిజన్ అధ్యక్షులు మునుగంటి రాంప్రదీప్ పేర్కొన్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని కాప్రా సర్కిల్ పరిధిలోని మీర్పేట్ డివిజన్ మల్లిగూడ హనుమాన్ దేవాలయం ,అశోక్ నగర్ రాముల వారి దేవాలయం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం ,తిరుమల నగర్ ,ఆర్య వైశ్య సంఘం ,ఇందిరానగర్ , ఎస్పీ కాలనీ ఫేస్ టు గణపతి ఆలయం, సాయిబాబా ఆలయం, హెచ్ బి కాలనీ ఫేస్ 1, కృష్ణానగర్ లక్ష్మీ నగర్ వెంకటేశ్వర నగర్ నవోదయ నగర్ ప్రాంతాల్లో పలు ఆలయాలలో కాలనీ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొనడంతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

రామంతాపూర్‌లో శ్రీరామనవమి సందర్భంగా అన్నదానం చేస్తున్న మైనార్టీ నేత ఎం.డి.రఫీక్ తదితరులు

వినోభా నగర్‌లోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని బి.యన్.రెడ్డి,నగర్, సాహెబ్ నగర్ డివిజన్లలో జరిగిన సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తదితరులు.

ఓల్డ్ మలక్ పేటలో శ్రీ సీతారామచంద్రస్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న చౌకి రవికుమార్ తదితరులు

శాంతినగర్ శ్రీసీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావు ఇతర నేతలు

చిలుకానగర్ శ్రీ అంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి, గుడి మధుసూధన్‌రెడ్డి తదితరులు

గౌతమ్ నగర్ డివిజన్ వరిధిలోని ముదిరాజ్ భవనంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీతారాముల కళ్యాణం కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు విచ్చేసి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం పాల్గొన్న ముదిరాజ్ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా వలు కాలనీలలో నిర్వహించిన సీతారామవంభ స్వాముల వారి కళ్యాణ మహోత్సవం పాల్గొన్న టిఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ రామ్మోహన్ గౌడ్ , ఎల్బీనగర్ యువ నాయకులు ముద్దగౌని వసీక్ గౌడ్



సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, దేవ భాస్కర్‌రెడ్డి, పున్న గణేష్‌నేత, చిలుక ఉపేందర్‌రెడ్డి తదితరులు

నాచారంలో శ్రీసీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామివారి కళ్యాణ వేడుకలో పాల్గొన్న మల్లెల నర్సింగ్‌రావు

నాదర్‌గుల్ డివిజన్ అల్మాస్‌గూడ కాలనీల్లో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవాల్లో పాల్గొని పూజలు చేస్తున్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి కెఎలఆర్: చిత్రంలో నవారు మల్లారెడ్డి, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి తదితరులు

శ్రీ రామనవమి వర్వదినాన్ని పురస్కరించుకుని సాహెబ్ నగర్ లోని శ్రీ క్షేత్రేత్ర ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న నాయకులు సామ రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, గంగం ప్రేమనాథ్ మాజీ కౌన్సిలర్ సీళ్ల అంజన్ కుమార్ గౌడ్ తదితరులు.

గడ్డి అన్నారంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు సంజీవ, లింగాల హరి గౌడ్, గొట్టిపర్తి సుదీర్ గౌడ్, ఆశ్విన్ కుమార్, వేణుగోపాల్ గౌడ్, నాయకులు గోట్టేపర్తి శ్రీనివాస్ గౌడ్, లింగాల బనవరాజ్ గౌడ్ తదితరులు

సీతారాముల కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న లింగాల రాహుల్‌గౌడ్, డాక్టర్ విజయరంగా

ఉప్పల్‌లో జరిగిన శ్రీరామచంద్రస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

మీర్‌పేట్ ఆర్ఎన్‌రెడ్డినగర్‌లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి: చిత్రంలో చప్పిడి సంతోష్‌రెడ్డి, కుంచె నాగేందర్‌గౌడ్, లోహిత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు

శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వనస్థలిపురం లోని పలు ఆలయాల్లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు తదితరులు.

శ్రీ హరి హర క్షేత్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు మంగళగిరి శ్రీనివాసచార్యులు, కాసుల చంద్రశేఖర రావు తదితరులు

శ్రీరామనవమి సందర్భంగా కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన శ్రీసీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో దేవాలయంలో సంప్రదాయంగా కొనసాగుతున్న ఆనవాయితీ ప్రకారం ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దంపతులతో కలిసి తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు

ఎన్‌జిఆర్ఐ హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

బాలాపూర్ దేవతల గుట్టపై జరిగిన రాములోరి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తదితరులు

భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణోత్సవం

వెంకట్‌రెడ్డినగర్‌లో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎస్ ప్రభాకర్, గడ్డం సాయి తదితరులు

ఉప్పల్ గణేష్‌నగర్‌లో జరిగిన స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ఎం.రజితారెడ్డి తదితరులు



జిల్లెలగూడలోని పురాతన వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న మేకల రవీందర్‌రెడ్డి, యాదగిరి ముదిరాజ్, పోరెడ్డి జంగారెడ్డి, చింతపట్ల జ్ఞానేశ్వరచారి తదితరులు

బాలాపూర్ నంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఆలయ ఛైర్మన్ కొలను కృష్ణారెడ్డి, గడ్డం వెంకటేష్, కృష్ణంరాజు గౌడ్, సురేష్‌గౌడ్, ఆంజనేయ చారి తదితరులు

జిల్లెలగూడ, మీర్‌పేట్‌లలో అధిక ఇంటి పన్నులపై పోరాటానికి రంగం సిద్ధం!?

-పన్నుల తగ్గింపు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు సన్నాహాలు
-రేపు మేకల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళిక సమావేశం

సరూర్‌నగర్, మార్చి 27 ప్రభాతవార్త: మీర్‌పేట్, జిల్లెలగూడలలో పెరిగిన ఇంటి పన్నుల తగ్గింపు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి కార్యాచరణ దిశగా రంగం సిద్ధమవుతోంది. గతంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఉండి ప్రస్తుతం జిహెచ్ఎంసిలో విలీనమై శంషాబాద్ జోన్ బడంగ్‌పేట్ సర్కిల్ కిందకు వచ్చి జిల్లెలగూడ, మీర్‌పేట్, ప్రశాంతిహిల్స్ డివిజన్లుగా మారిన ఇక్కడి కాలనీలు, పాత గ్రామాలు, వీకర్ సెక్షన్ ప్రాంతాల్లో ఇంటి పన్నులు అధికంగా ఉన్నాయి. దీంతో స్థానిక ప్రజలను కలవరపాటుకు గురి చేయడమే కాకుండా వారిపై ఆర్థిక భారం పడుతున్నది. అటు హైదరాబాద్ పరిధిలోనూ ఇటు బడంగ్‌పేట్ పాత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రాంతాల కంటే మీర్‌పేట్, జిల్లెలగూడల్లో ఇంటి పన్నులు ఎక్కువగా ఉండడం గమనార్హం. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అధిక ఇంటి పన్నులను తగ్గించాలని అప్పట్లో కాంగ్రెస్ నాయకులు ధర్నాలు కూడా చేశారు. అయితే గత బిఆర్ఎస్ పాలనలో అదే విధంగా ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఇంటి పన్నుల తగ్గింపు ఏ మాత్రం జరగ లేదు. ఈ నేపథ్యంలో పాత ఆర్థిక సంవత్సరం ఈ నెల మార్చి 31వ తేదీతో ముగుస్తుండడం

జిల్లెలగూడ, మీర్‌పేట్‌లలో ఇంటి పన్నులు పెంచిన గతంలోని మీర్‌పేట్ పాత మున్సిపల్ కార్పొరేషన్

... అదే విధంగా కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఇంటి పన్నుల విషయంలో ప్రజలు సందిగ్ధంతో పడ్డారు. ప్రజలకు పెరిగిన ఇంటి పన్నులు భారంగా మారాయని ఆందోళన వ్యక్తం చేసిన జిల్లెలగూడ మాజీ ఉప సర్పంచ్, సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు మేకల రవీందర్‌రెడ్డి తన సతీమణి, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మితో కలిసి ఏకంగా పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరడం జరిగింది. ఇటీవల ఆయన పార్టీలో చేరిక సందర్భంగా ఏ పార్టీని విమర్శించడకుండా ఇంటి పన్నుల తగ్గింపు కోసం పోరాడుతామని స్పష్టం చేయడం జరిగింది. ఈ క్రమంలో పేద, మధ్య తరగతి ప్రజలకు పెను భారంగా మారిన ఇంటి పన్నుల తగ్గింపు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే దిశగా ఆయన ప్రజలను, కాలనీ సంక్షేమ సంఘాలను ఏకతాటిపైకి తీసుకొచ్చే దిశగా ప్రయత్నాలు ప్రారంభించారు.

రేపు వంగ అనంతరెడ్డి గార్డెన్స్‌లో సమావేశం

జిల్లెలగూడ, మీర్‌పేట్‌లలో ఇంటి పన్నుల తగ్గింపు కోసం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఆదివారం ఉదయం కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ సమీపంలోని వంగ అనంతరెడ్డి గార్డెన్స్‌లో కీలక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇంటి పన్నులు తగ్గే వరకు 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నులు చెల్లించాలా? వద్దా? అదే విధంగా ఈ పెరిగిన పన్నుల విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళాలనే దానిపై చర్చించి ప్రజలు, కాలనీ సంఘాల అభిప్రాయాలను తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రతిష్టాత్మకంగా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. బంజారాహిల్స్, జూబ్లిహిల్స్ తదితర సంపన్న ప్రాంతాల్లో కంటే ఎంతో అధికంగా ఉన్న జిల్లెలగూడ, మీర్‌పేట్‌లలో ఇంటి పన్నులు తగ్గించే వరకు కార్యాచరణతో ముందుకు సాగే విషయమై ఈ సమావేశంలో తీర్మానించనున్నారు. ఈ నేపథ్యంలో మీర్‌పేట్ పాత మున్సిపల్ కార్పొరేషన్‌లోని అన్ని ప్రాంతాల ప్రజలు, కాలనీ సంఘాల వారు హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని రవీందర్‌రెడ్డి కోరారు.

గరుడ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో సీతారామ చంద్రస్వామి కళ్యాణం

మలక్ పేట, మార్చ్ 27, ప్రభాతవార్త:
మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్లోని శ్రీశ్రీశ్రీ గరుడ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు చేగురి వెంకటరమణ, దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వ్యాపారస్తులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఈ సందర్భంగా తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు చేకూరి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్, దేవస్థానం వారి ఆధ్వర్యంలో మార్కెట్లో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా శనివారం సాయంత్రం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని భక్తిశ్రద్ధలతో మేల, తాళాల నడుమ మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్లో ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనునట్లు తెలిపారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదము మరియు అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ ప్రధాన కార్యదర్శి తల్లం శ్రీకాంత్, కోశాధికారి మారెప్ప రాజు, తెలంగాణ చాంబర్ అగ్రి ట్రేడర్స్ కోశాధికారి కొణిజేటి శ్రీనివాస్ ,వ్యాపారస్తులు దడువై రాఘవేందర్, కట్టా మల్లేశం, జగదాంబ శ్రీను, వంజరి వినోద్ కుమార్, జి. మారెప్ప, బండారు శ్రీనివాస్, వి. వెంకటేష్, మైలా రవికాంత్, సత్య లింగం, బాలకృష్ణ, చంద్రమోళి, నూక సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మలక్ పేట మార్కెట్ లోని శ్రీ గరుడ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ వేడుకలను నిర్వహిస్తున్న తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రిట్రేడర్స్ అధ్యక్షుడు చేగురి వెంకటరమణ, దడువై రాఘవేందర్, కట్టా మల్లేశం, మారెప్ప , వంజరి వినోద్ కుమార్, బిట్కొరి విద్యానంద్ తదితరులు.

దొంగతనం నాటకం ఆడిన వ్యాపార భాగస్వామి అరెస్ట్

ఉప్పల్, మార్చి 27 ప్రభాతవార్త : వ్యాపార భాగస్వామితో కలిసి నడుపుతున్న సంస్థలోనే దొంగతనం నాటకం ఆడిన ఒక వ్యక్తిని ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లాకు చెందిన బి.ప్రణీత్ (41) బెంగుళూరులో నివసిస్తూ ఉప్పల్ భగాయత్‌లో రింగ్ క్వెస్ట్ రిటైల్ ప్రైవేటు లిమిటెడ్ పేరుతో గోల్డ్ డ్రాప్ నూనె, ఎలక్ట్రానిక్, మోబైల్ సర్వీస్ జ్యూస్ ఉత్పత్తుల వ్యాపారం నిర్వహిస్తున్నారు. అత్వర అగ్నిహోత్రి అనే వ్యక్తితో కలిసి భాగస్వామిగా కొనసాగుతున్నాడు. అయితే ఈనెల 23వ తేదిన ఉదయం సంస్థలో పనిచేసే మౌర్య, అతర్య అగ్నిహోత్రికి ఫోన్ చేసి గోదాం తాళం పగులగొట్టి సుమారు 11.20లక్షల నగదు దొంగిలించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు విచారణ చేయగా, భాగస్వామి దొంగతనం చేసినట్లు నిర్ధారించారు. దీంతో ఆదే కంపెనీలో భాగస్వామి అయిన అతర్వ అగ్నిహోత్రి దొంగతనం నాటకం ఆడినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో నిందితుడిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సమాజంలో నూతన ఒరవడిని సృష్టిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్

బ్రాడ్ కాస్టింగ్ ఇంజనీరింగ్ సాసైటీ అధ్యక్షుడు సునీల్

సదస్సులో పాల్గొని ఆవిష్కరణ చేస్తున్న ముఖ్య అతిథి తదితరులు

సరూర్‌నగర్, మార్చి 27 ప్రభాతవార్త:
నేటి సమాజంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఒక నూతన ఒరవడిని సృష్టిస్తున్నదని న్యూ ఢిల్లీకి చెందిన బ్రాడ్ కాస్టింగ్ ఇంజనీరింగ్ సొసైటీ (ఇండియా) అధ్యక్షుడు సునీల్ అన్నారు. ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీల్లో ఒకటైన నాదర్‌గుల్‌లోని ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగం బ్రాడ్ కాస్ట్ ఇంజనీరింగ్ సొసైటీ, హైదరాబాద్ చాప్టర్ సహకారంతో ఎఐతో ప్రసార రంగంలో డిజిటల్ కన్వర్జెన్స్ అనే అంశంపై ఒక రోజు జాతీయ సదస్సును నిర్వహించారు. ఎంవిఎస్ఆర్ వ్యవస్థాపక సభ్యుడు ఎంబిఎస్ పురుషోత్తం అమూల్య సేవలకు గుర్తింపుగా నిర్వహించిన సదస్సుకు న్యూ ఢిల్లీ నుండి సునీల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డి2ఎం-అందరికీ విజయం, ప్రసార, రక్షణ సమాచార, 5 జీ తదితర రంగాల్లో ఎఐ అంశంపై ఆయన కీలక ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో దూరదర్శన్ డిడిజీ (ఈ) ఎన్‌వి రమణ, వైర్‌లెస్ ప్లానింగ్ అండ్ కో-ఆర్డినేషన్ డిప్యూటీ డైరెక్టర్ జికె రెడ్డి, జిఎస్ఐటి డీన్ ప్రొఫెసర్ ఎస్‌పి యాదవ్, ఎయిర్‌టెల్ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఎంవిఎన్ మల్లేశ్వరరావు, ఎస్ఎపిఎన్ఇటి మాజీ సిఇఒ డాక్టర్ రామారావు తదితర ముఖ్యులు కీలక ఉపన్యాసాలు చేసి వివిధ రంగాల్లో అవగాహన కల్పించారు. కాలేజీ ఛైర్మన్ పివిఆర్ కశ్యప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు సీతారాంబాబు, కృష్ణకుమార్, కార్యదర్శి కెపి శ్రీనివాసరావు, కోశాధికారి జూపూడి సుధాకర్, సంయుక్త కార్యదర్శి సూర్యప్రభాకర్, సభ్యులు ఉమాదేవి, కెవిఆర్‌కె సుబ్రమణ్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ కామేశ్వరరావు, ఈసిఈ హెచ్ఓడి నూలి నమశ్శివాయ, పలువురు లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.